# వాస్తవం

డెయిలీ. కామ్

ఉన్నది ఉన్నట్లుగా

డిజిటల్ పత్రిక

బుధవారం 12.08.2026

ఎడిటర్: ఎం.కృష్ణారెడ్డి(కె.ఆర్)


కొంతమంది దౌర్భాగ్యులు చేసిన పని వల్ల

## పార్టీ మారా

ఎమ్మెల్యే పోచారం



6లో..

# ముదిరిన అసమ్మతి

## జనం గాలి మళ్లుతోంది..రేవంత్ చేజారుతోంది





- బెడిసికొట్టిన ఫిరాయింపుల పర్వం
- ఇంటా బయట విమర్శల దాడి
- కుర్చీకి ఎసరు ప్రచారంలో నిజమెంత?
- అధిష్ఠానం మదిలో ఉన్న వ్యూహం ఏంటి?
- పట్టు నిలుపుకునేదెలా?
- హస్తవ్యస్తం కాకుండా చూసెదెలా?

అన్నివర్గాల ఆశలను సాకారం చేయడంలో దారుణ వైఫల్యంతోపాటు కాంగ్రెస్ మూల సూత్రాలను వంటబట్టిం చుకుని పూర్తిస్థాయి కాంగ్రెస్ వాదిగా మారకుండా ఇంకా తనలో ఫిరాయింపు జాడ్యమే ఉందని పదేపదే అనుకునేలా చేసుకున్న స్వయంకృతాపరాధమే రేవంత్‌ని కుర్చీ దిగిపోయే ప్రచారం దాకా తీసుకొచ్చింది.

రేవంత్ రెడ్డిపైన మంత్రులు,పార్టీ నేతల్లో ఉన్న అసంతృప్తి లోలోపల రగులుతున్న దశలోనే ఉంది. ఈ దశ ముదిరి పాకాన పడి బహిరం గంగా వేదికల మీద వ్యక్తమయ్యే దశలోకి వచ్చినప్పుడు మాత్రమే కాంగ్రెస్ అధిష్టానం సీఎం కుర్చీ మార్పు అంశాన్ని సీరియస్‌గా తీసుకుం టుంది. అయితే తాను సంతృప్తి చెందకపోతే ఈ దశను అధిష్టానమే ముందుకు నెట్టే వ్యూహం కూడా కాంగ్రెస్ పెద్దల వద్ద ఉంటుంది.ఇప్పుడు కాంగ్రెస్ అధిష్టానమే సీఎం కుర్చీ మార్పు వ్యూహానికి పదునుపె డుతోందనే ప్రచారం మీడియాలో బాగా విన్పిస్తోంది.

పదేండ్ల కేసీఆర్ పాలన తర్వాత ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వంపైన అన్ని వర్గాల నుంచి పెదవి విరుపులు మొదలయ్యాయి.అటు స్వంత పార్టీ నేతలు,కార్యకర్తలను సంతృప్తి పర్చలేని రేవంత్ సర్కార్ ఇప్పుడు బీఆర్ఎస్ నుంచి గెలుపొంది ఆ తర్వాత కాంగ్రెస్ కండువాలు కప్పుకున్న ఎమ్మెల్యేల నుంచి కూడా బహిరంగంగా విమర్శలను ఎదుర్కొం టోంది.వాస్తవానికి పార్టీ ఫిరాయింపుల అస్త్రంతో తన బలాన్ని అటు ప్రభుత్వంలో ఇటు పార్టీలో రెట్టింపు చేసుకోవాల నుకున్న సీఎం రేవంత్ రెడ్డికి ఇప్పుడు ఆ అస్త్రమే తిరిగి తగిలేలా ఉంది.ఇప్పటికే బీఆర్ఎస్ నుంచి గెలుపొంది..ఆ తర్వాత అధికార పార్టీలో చేరిన పలువురు ఎమ్మెల్యేలు తమ అసంతృ ప్తిని భహిరంగంగా వెళ్ళగక్కుతున్నారు. తమను పార్టీ ఫిరాయించేలా చేసినప్పుడు ఇచ్చిన హామీలను మరచిపోయారంటూ కొందరు ఫిరాయింపు ఎమ్మెల్యేలు అంతర్మథనం చెందుతున్నారు.

6లో..

కె.ఆర్ ఉన్నమాట

సీఎం తమ్ముడి షెల్ కంపెనీకి

## ఐదెకరాల సర్కారీ భూమా?

### బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హెచ్చరిక

సీఎం రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వంలో పగటిపూటే ప్రజాధనాన్ని, రూ.వేల కోట్ల విలువైన ప్రభుత్వ భూములను స్వయంఉపాధి పథకంలా తన సొంత కుటుంబ సభ్యులకు రాసిస్తున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే తారక రామారావు విమర్శించారు.



6లో..

## నా శాఖలో జరిగే ప్రతి నిర్ణయం నాకు తెలుసు

ఎవరో చెప్తే నేను పనిచేసే రకం కాదు

టెస్సెరాక్ట్‌తో సీఎం సోదరులకు సంబంధం లేదు

పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు



6లో..

# డిసెంబరులో ఖేలో ఇండియా యూత్ గేమ్స్

ఏర్పాట్లు ప్రతిష్టాత్మకంగా ఉండాలి

క్రీడా స్ఫూర్తిని చాటేలా పోటీలుండాలి

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



**వాస్తవం : హైదరాబాద్, ఆగస్టు 11:**

తెలంగాణ ప్రభుత్వం ఆతిథ్యం ఇవ్వనున్న ఖేలో ఇండియా యూత్ గేమ్స్ 2026 పోటీలను ప్రతి ష్టాత్మకంగా నిర్వహించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. మం గళవారం ఎంసీఆర్ హెఆర్డీలోని బోధి పెవిలి యన్‌లో ఖేలో ఇండియా యూత్ గేమ్స్ ఏర్పాట్లు, నిర్వహణపై మంత్రి వాకిటి శ్రీహరితో కలిసి ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించారు. జాతీయ స్థాయిలో వివిధ రాష్ట్రాల నుంచి పాల్గొనే ఈ పోటీ లకు సంబం ధించి మౌలిక వసతులను అభివృద్ధి చేయాలని సీఎం సూచించారు. డిసెంబరులో పోటీ లను నిర్వ హించేందుకు ఏర్పాట్లు చేయాల న్నారు. హైదరా బాద్‌లోని స్టేడియంలలో ప్రస్తుత పరిస్థితిని పరిశీ లించి, క్రీడా పోటీలకు అనుగు ణంగా శాశ్వత ప్రాతిపదికన అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసు కోవాలన్నారు. ఇందుకు అవసరమైన నిధులను అం దించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని స్పష్టం చేశారు. ప్రారంభోత్సవ, ముగింపు వేడుకలకు సం బంధించిన ముఖ్య అతిథులు, ప్రముఖ క్రీడాకారు లు, సినీ ప్రముఖులను కార్యక్రమాల్లో భాగస్వాము లను చేసేందుకు ఇప్పటి నుంచే కసరత్తు ప్రారంభిం చాలన్నారు. మౌలిక వసతులు, క్రీడల నిర్వహణ, అతిథులకు కావాల్సిన సౌకర్యాల ఏర్పాట్లకు సం బంధించి పని విభజన చేసుకుని బాధ్యత తీసు కోవాలని తెలిపారు. తెలంగాణకు చెందిన అర్జున అవార్డు గ్రహీతలు, తెలంగాణ స్పోర్ట్స్ హబ్ బోర్డు సభ్యులు, ఒలింపిక్స్ అసోసియే షన్‌తో పాటు జాతీయస్థాయి క్రీడా ప్రతినిధులను కార్యక్రమంలో భాగస్వాములను చేయాలని అధికారులకు సూచిం చారు. ఇందుకు సంబంధించి ఇప్పటి నుంచే ప్రణాళికలు సిద్ధం చేయాలని తెలిపారు.

### 20 రకాల పోటీలు

ఖేలో ఇండియా యూత్ గేమ్స్‌లో భాగంగా 20 రకాల స్పోర్ట్స్ కు సంబంధించిన పోటీలు నిర్వహిం చనున్న నేపథ్యంలో... క్రీడా విభాగాల వారీగా పోటీ ప్రదేశాలను గుర్తించి ఏర్పాట్లు చేయాలన్నారు. క్రీడా స్ఫూర్తిని చాటేలా నిర్వహణ ఉండాలని తెలిపారు. సమీక్షా సమావేశంలో మంత్రి వాకిటి శ్రీహరి, ప్రభుత్వ సలహాదారు రామకృష్ణారావు, ఎస్ ఏ టీ జీ చైర్మన్ శివసేనా రెడ్డి, క్రీడా శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేష్ రంజన్, ఎస్ ఏ టీ జీ ఎండీ సోనీబాల దేవి పాల్గొన్నారు.

# వందేమాతరం కూడా ఇక జనగణమనతో సమానం

### బిల్లుకు రాష్ట్రపతి ఆమోదం



**ఢిల్లీ:** భారత జాతీయ గీతం 'జన గణ మన' తరహాలోనే 'వందే మాతరం'కు కూడా ఇకపై చట్టప రమైన రక్షణ లభించనుంది. 'ప్రివెన్షన్ ఆఫ్ ఇన్సల్ట్స్ టు నేషనల్ హానర్ బిల్లు'కు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము మంగళవారం ఆమోదం తెలి పారు. దీంతో ఈ బిల్లు చట్టంగా మారింది .1971 నాటి బిల్లు లోని సెక్షన్ 3ను సవరించడం ద్వారా 'వందే మాతరం'ను కూడా చట్టం పరిధిలోకి తీసుకొచ్చారు. జాతీయ గీతాన్ని అడ్డుకో వడం లేదా దాని గౌర వాన్ని భంగ పరిచేలా వ్యవ హరించడంపై చట్టప రమైన చర్యలకు అవకాశం ఉంటుంది. అయితే అదే స్థా యిలో వందేమా తరానికి ఇప్పటివరకు ప్రత్యేక రక్షణ లేదు. తాజా సవరణ వం దేమాతరానికి కూడా చట్ట పరమైన రక్షణ కల్పించింది.కొత్త చట్టం ప్రకారం 'వందేమాతరం' గానం జరుగుతున్న సమయంలో ఉద్దేశపూ ర్వకంగా అడ్డుకోవడం లేదా ఆ గానం చేస్తున్న సమూహానికి అంతరాయం కలిగించడం శిక్షార్హమైన నేరం. దీనికి మూ డేళ్ల వరకు జైలు శిక్ష, జరిమానా లేదా రెండూ విధించే అ వకాశం ఉంటుం ది. వందేమాతరానికి చట్టపరమైన రక్షణ కల్పించే సవరణ బిల్లును పార్లమెంట్ గత నెలలో ఆమోదించింది. అనం తరం రాష్ట్రపతి ఆమోదం కోసం పంపించారు. రాష్ట్రపతి ముర్ము సంతకం చేయడంతో బిల్లు ఇప్పుడు అధికారిక చట్టంగా అమల్లోకి వచ్చింది.

# అఖిలాండ శక్తి స్వరూపిణులు వేములవాడలో కొలువుదీరడం ప్రజల అదృష్టం

**ఉజ్జయిని మహంకాళి అమ్మవారిని దర్శించుకున్న ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**

**వాస్తవం : వేములవాడ**



ఆషాడమాసాన్ని పురస్కరించుకుని వేములవాడ పట్టణంలోని శ్రీ ఉజ్జయిని మహంకాళి అమ్మవారి ఆలయంలో బోనాల జాతర మహోత్సవాలు అత్యంత వైభవంగా జరుగుతున్నాయి.ప్రతినిత్యం అమ్మవార్ల ఆరాధనలతో ఆలయ ప్రాంగణం ఆధ్యాత్మిక సందడితో అలరిస్తుంది.ఈ సందర్భంగా మంగళవారం రాష్ట్ర ప్రభుత్వ విప్,వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ శ్రీ ఉజ్జయిని మహంకాళి అమ్మవారిని మంగళవారం దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయంలో కొలువుదీరిన శ్రీ ఉజ్జయిని మహంకాళి,శ్రీ ప్రత్యంగిరా,శ్రీ భగలాముఖి అమ్మవార్లకు ప్రత్యేక పూజలు చేసి అమ్మవార్ల ఆశీస్సులు పొందారు.ఈ సందర్భంగా ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ... ఆషాడమాసం ప్రజలందరికీ పవిత్రమైన మాసమని పేర్కొన్నారు.బోనాల జాతర మహోత్సవాలలో అమ్మవార్లను దర్శించుకోవడం తాను చేసుకున్న పుణ్యమన్నారు. ఆలయంలో శ్రీ ఉజ్జయిని మహంకాళి,శ్రీ ప్రత్యంగిరా,శ్రీ భగలాముఖి అమ్మవార్లు ఒకే చోట కొలువుదీరి భక్తులకు దర్శనమివ్వడం వేములవాడ ప్రజల అదృష్టమని తెలియజేశారు.అఖిలాండ శక్తి స్వరూపిణులైన అమ్మవార్ల కరుణా కటాక్షాలు ప్రజలందరిపై ఎల్లవేళలా ఉండాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు,మార్కెట్ కమిటీ చైర్మన్ రొండి రాజు, వైస్ చైర్మన్ కనికరపు రాకేష్ కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు,కౌన్సిలర్ తుమ్ మధు,కౌన్సిలర్లు తోట రాజు,కొండ శేఖర్,అన్నారం శ్రీనివాస్,కుమ్మరి శ్రీనివాస్,కాంగ్రెస్ నాయకులు చంద్రగిరి శ్రీనివాస్ గౌడ్,నాగుల విష్ణు ప్రసాద్, పాత సత్యలక్ష్మి, బైరి సతీష్ ముదిరాజ్‌లతో పాటు ఆలయ కమిటీ సభ్యులు కందుల క్రాంతి కుమార్, భివండి శ్రీనివాస్, నరేష్ , మైలారం రాము పాల్గొన్నారు.

# ఇథనాల్ ఫ్యాక్టరీల అనుమతులను రద్దు చేయండి

**జాయింట్ కలెక్టర్‌కు వినతి**



**వాస్తవం : బెజ్జంకి ఆగస్టు 11**

బెజ్జంకి మండలంలోని గుగ్గిల్ల, పోతారం గ్రామాల శివార్లలో ఏర్పాటు చేసిన ఇథనాల్ ఫ్యాక్టరీలను వెంటనే రద్దు చేయాలని సిద్దిపేట జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జాయింట్ కలెక్టర్‌కు బెజ్జంకి అఖిలపక్షం నాయకులు మంగళవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా అఖిలపక్ష నాయకులు మాట్లాడుతూ బెజ్జంకి మండలం గుగ్గిళ్ళ, పోతారం శివార్లలో ఉన్న రెండు ఇథనాల్ ఫ్యాక్టరీలను రద్దు చేయాలని జాయింట్ కలెక్టర్కు ఇచ్చిన వినతి పత్రంలో డిమాండ్ చేశారు. ఈ ఫ్యాక్టరీలు తీవ్రమైన దుర్వాసన వెదజల్లుతున్నాయని, వ్యర్థాలు సాగునీటి కాలువలో వదులుతుండడంతో పెద్ద ఎత్తున దుర్వాసనలు వెదజల్లడం వల్ల ప్రజలకు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ దుర్వాసనల వల్ల చుట్టుపక్కల 15 గ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఈ దుర్వాసనతో పిల్లలు, వృద్దులు బయట నిలబడలేని పరిస్థితి నెలకొన్నదని ఆరోపించారు.జిల్లా కలెక్టర్ కె హైమావతి అందుబాటులో లేకపోవడంతో జాయింట్ కలెక్టర్ ను కలిసి మా సమస్యను పరిష్కరించాలని వినతి పత్రం ఇవ్వడం జరిగిందని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్, సీపీఎం, సీపిఐ, బీఎస్పి, డీఎస్పి నాయకులు పాల్గొన్నారు.

# 'దళిత క్రైస్తవ గాయాలు' పుస్తకావిష్కరణ

**సామాజిక చైతన్యానికి దోహదపడే రచనలు అవసరం : ఎస్ఈ బొంకూరు సుదర్శన్**

**ఆగస్టు 10 బ్లాక్‌డే గా క్రైస్తవ సమాజం పరిగణిస్తుంది: రచయిత పల్లె శాంతిరాజు**

**వాస్తవం : పెద్దపల్లి ప్రతినిధి**



దళిత క్రైస్తవుల సామాజిక, చారిత్రక, సాంస్కృతిక నేపథ్యాన్ని ప్రతిబింబించే విధంగా 'దళిత క్రైస్తవ గాయాలు' పుస్తకం రూపొందించబడిందని ఎస్ఈ బొంకూరు సుదర్శన్ అన్నారు. సోమవారం సాయంత్రం పెద్దపల్లిలోని సీఎస్ఐ చర్చి సమీపంలోని డేనియల్ నివాసంలో రచయిత పల్లె శాంతిరాజు రచించిన ఈ పుస్తకాన్ని ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఎస్ఈ బొంకూరు సుదర్శన్ మాట్లాడుతూ.. దళిత క్రైస్తవ సమాజం ఎదుర్కొంటున్న రిజర్వేషన్లు, సామాజిక సమస్యలు, హక్కులు, చారిత్రక పరిణామాలను పుస్తకంలో వివరించే ప్రయత్నం చేశారని అన్నారు. సమాజంలో మార్పు తీసుకురావడానికి చైతన్యవంతమైన రచనలు, పుస్తకాలు ఎంతో అవసరమని పేర్కొన్నారు.అనంతరం పుస్తక రచయిత పల్లె శాంతిరాజు మాట్లాడుతూ.. దళిత క్రైస్తవుల జీవన పరిస్థితులు, వారి సామాజిక ప్రస్థానం, ఎదుర్కొంటున్న వివక్ష, సాధికారతకు సంబంధించిన అంశాలను పుస్తకంలో ప్రస్తావించినట్లు తెలిపారు. "సింహాలు తమ చరిత్రను తాము చెప్పుకోనంతవరకు... వేటగాడు చెప్పిందే చరిత్ర అవుతుంది" అనే సందేశంతో ఈ పుస్తకాన్ని రూపొందించానని అన్నారు. సత్య చరిత్రను నమోదు చేసుకోవడం ద్వారా భవిష్యత్ తరాలకు వాస్తవాలను అందించవచ్చని పేర్కొన్నారు.1950 ఆగస్టు 10న అప్పటి రాష్ట్రపతి డాక్టర్ రాజేంద్ర ప్రసాద్ జారీ చేసిన ప్రెసిడెన్షియల్ ఆర్డర్ రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధంగా ఉందని రచయిత శాంతిరాజు అన్నారు. అందుకే క్రైస్తవ సమాజం ఆగస్టు 10ను 'బ్లాక్ డే'గా పరిగణిస్తుందని తెలిపారు. దళిత క్రైస్తవ సమాజ చరిత్ర, సామాజిక అంశాలపై అధ్యయనం చేసే వారికి ఈ పుస్తకం ఉపయోగకరంగా ఉంటుందని పలువురు అభిప్రాయపడ్డారు.ఈ కార్యక్రమంలో ఈదునూరి రమేష్, పులిపాక అబ్రహాం, ప్రసాద్, నరేష్, రాంబాబు, అవినాష్, బాబు, గంగారాము, శ్యామ్, అబ్రహాం తదితర సాహితీవేత్తలు, సామాజిక కార్యకర్తలు, క్రైస్తవ సంఘాల ప్రతినిధులు, పాఠకులు పాల్గొన్నారు.

# స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు ఘనంగా ఏర్పాట్లు చేయాలి

**రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్**



**వాస్తవం : రాజన్న సిరిసిల్ల (ప్రతినిధి)**

రాజన్న సిరిసిల్ల జిల్లాలో ఈ నెల 15న నిర్వహించే స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా, పకడ్బందీగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు.స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల ఏర్పాట్లపై జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే తో కలిసి సంబంధిత శాఖల జిల్లా స్థాయి అధికారులతో మంగళవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు జిల్లాలోని అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు, సిబ్బంది, తప్పనిసరిగా హాజరయ్యేలా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సమీక్ష సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, డీ ఆర్ఓ జయశ్రీ, సిరిసిల్ల ఆర్డిఓ శ్రీధర్ బాబు, సంబంధిత ప్రభుత్వ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు కొత్త యూనిఫామ్‌లు ఎప్పుడు?

**వాస్తవం: సిరిసిల్ల**

నూతన విద్య సంవత్సరం ప్రారంభమైనప్పటికీ ప్రభుత్వ పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు యూనిఫామ్‌లు ఇవ్వలేరని ఎప్పుడు ఇస్తారని భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు గాంతుల మహేష్ ప్రశ్నించారు. ఈ సందర్భంగా మహేష్ మంగళవారం మాట్లాడు తూ ....ఒకే రాష్ట్రం ఒకే యూనిఫామ్‌లు ఎక్కడ? రాష్ట్ర ప్రభుత్వం మాటలు కోటలు దాటుతున్నాయని తప్ప ఆచరణలో మాత్రం అమలు కావడం లేదని అన్నారు. వెంటనే విద్యాశాఖకు మంత్రి ని కేటాయించాలని కోరారు.ప్రభుత్వ పాఠశాలలో చదివే ప్రతి విద్యార్థికి కొత్త యూనిఫామ్ లు అందిస్తామని గత బిఆర్ఎస్ ప్రభుత్వం అందించిన యూనిఫామ్ నాణ్యత లేదని, ఈ సంవత్సరం యూనిఫామ్స్ యొక్క కలర్ మార్చి ఒకే స్కూల్ ఒకే యూనిఫామ్ అనే విధానాన్ని తీసుకొస్తామని ఎన్నో గొప్పలు చెప్పుకున్న ఆచరణలో మాత్రం పాఠశాలలు ప్రారంభమై రెండు నెలలు గడుపుతున్నా కానీ రాష్ట్రవ్యాప్తంగా ఉన్న విద్యార్థులకు యూనిఫామ్స్‌లు అందజేయడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆరోపించారు.



జర్నలిస్ట్స్ సంక్షేమ సంఘం
Reg 914/2015
జర్నలిస్ట్ సంక్షేమమే పరమావధిగా
జర్నలిస్ట్ హక్కుల కోసం....
వాళ్ల ప్రగతి కోసం... పత్రికా స్వేచ్ఛ కోసం...
సభ్యత్వ నమోదు కోసం సంప్రదించండి సెల్ నెం: 9618616110

# ధర్మారంలో బీజేపీ ముఖ్య కార్యకర్తల సమావేశం



**వాస్తవం : ధర్మారం**

ధర్మారం మండల కేంద్రంలోని వైశ్య భవన్లో బీజేపీ ముఖ్య కార్యకర్తల సమావేశం మంగళవారం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా ధర్మారం మండల ఇన్చార్జి కొమ్ము రాంబాబు, పాల్గొనగా బీజేపీ మండల అధ్యక్షుడు సతీష్ రెడ్డి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. మండల భూత్ అధ్యక్షులు, శక్తి కేంద్రాల అధ్యక్షులను బలోపేతం చేయడమే లక్ష్యంగా బీజేపీ ముందుకు అడుగు వేసింది. హర్ ఘర్ తిరంగ్ యాత్ర సందర్భంగా మండల కేంద్రంలో ఈనెల 15 ఆగస్టు రోజున బైక్ ర్యాలీ నిర్వహిస్తామని తీగుళ్ల సతీష్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు శ్రీనివాస్ సందనవేణి లక్ష్మణ్, మండల ప్రధాన కార్యదర్శి దేవి రాజలింగు గోనే సాయి, మండల వైస్ ప్రెసిడెంట్ కర్రె లక్ష్మణ్ దేవి కొమరేష్ , కర్రే లక్ష్మణ్ ,సామంతుల కిరణ్, బీజేవైఎం మండల అధ్యక్షుడు మామిడి చందు, మాజీ యూత్ మండల అధ్యక్షులు కొలిపాక మణికంఠ, కేశినేని నాగరాజు ,పల్లె లక్ష్మణ్, సగంటి నరసయ్య, పాలమాకుల కర్ణాకర్ రెడ్డి, వన్నెల బాల్ రెడ్డి, బాపురెడ్డి,మేడవేణి మహేష్, రమేష్ నాడెంమల్లేశం, కొలిపాక మహే ష్, మేడి రమేష్, శాఖపురం వెంకటేష్, రెడ్ల శ్రీనివాస్, చేనేల్లి సతీష్ కుమార్, ఎత్తరి గణేష్, కోటగిరి నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

# 13న సంగారెడ్డిలో
# అమరవీరుల యాదిలో గీతన్న ల చైతన్యరాష్ట్ర బస్సు యాత్ర

## జిల్లా అధ్యక్షులు ఆశన్న గౌడ్



**వాస్తవం : సంగారెడ్డి**

మంగళవారం కల్లుగీత కార్మిక సంఘం సంగారెడ్డి జిల్లా కమిటీ సమావేశం ప్రజాసంఘాల భవనంలో నిర్వహించారు. ఈ సందర్భంగా కల్లుగీత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ఆశన్న గౌడ్, జిల్లా ప్రధానకార్యదర్శి రమేష్ గౌడ్ మాట్లాడుతూ, ఆగస్టు రెండో తేదీ న మహబూబాబాద్లో ప్రారంభమైన అమరవీరుల యాదిలో గీతన్నల చైతన్య రాష్ట్ర బస్సు యాత్ర రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాలు తిరుగుతూ 13వ తేదీ గురువారం , సంగారెడ్డి జిల్లాకు వస్తుంది. నర్సాపూర్ నుండి ఉదయం ఎనిమిది గంటలకు హత్నూర మండలం దౌల్తాబాద్కు వచ్చి అక్కడనుండి సంగారెడ్డికి 10 గంటలకు చేరుకుంటుంది . బస్సు యాత్ర సందర్భంగా సంగారెడ్డిలో పాత బస్టాండ్ హనుమాన్ విగ్రహం నుండి భారీ బైక్ ర్యాలీతో బస్సుయాత్రకు స్వాగతం పలికి అక్కడనుండి పాపన్న గౌడ్ విగ్రహం బైక్ ర్యాలీనిర్వహించి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించి అక్కడనుండి బైపాస్ రోడ్డు పైన ఎక్సైజ్ కార్యాలయం పక్కన ఉన్న నాలుగో తరగతి ఉద్యోగుల భవనంలో బహిరంగ సభ నిర్వహించడం జరుగుతుందని ఇందులో జిల్లాలోని కల్లుగీత కార్మికులు గౌడ సోదరులు వృత్తిశ్రేయోభిలాషులు అందరూ పాల్గొని జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం గీత కార్మికులకు గౌడ సోదరులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని, కల్లుగీత వృత్తి సంక్షేమం కోసం బడ్జెట్లో 5000 కోట్లుకేటాయించాలని, కోరుతూ కల్లుగీతకార్మికులందరూ వనమహోత్సవంలో ఈత తాటి చెట్ల పెంపకాలు చేపట్టాలని గీత కార్మికులను, చైతన్యం చేయడం కోసం జరుగుతుందని వారు తెలిపారు. ఈ యాత్ర ఈనెల 18 వరకు కొనసాగి హైదరాబాద్ ట్యాంక్ బాండ్ వద్ద ముగుస్తుందని వారు అన్నారు. ఈకార్యక్రమంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ జంగన్న గౌడ్ సంగారెడ్డి మండల అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, జిల్లా కమిటీ సభ్యులు వెంకటేశం గౌడ్, యాద గౌడ్. కృష్ణ గౌడ్, రామా గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# జీడిమెట్ల బస్ డిపోలో విషాదం

**ఆర్టీసీ మెకానిక్ దుర్మరణం**

**బస్సు ముందుకు కదలడంతో తీవ్ర గాయాలు.. అక్కడికక్కడే మృతి**

**వాస్తవం : కుత్బుల్లాపూర్ ఆర్సీ :**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం జీడిమెట్ల ఆర్టీసీ బస్ డిపోలో విషాదకర ఘటన చోటుచేసుకుంది. బస్సు గ్యారేజ్ పిట్లో విధులు నిర్వహిస్తున్న మెకానిక్ను అదే బస్సు ఢీకొనడంతో తీవ్ర గాయాలపాలై అక్కడికక్కడే మృతి చెందాడు.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. దుండిగల్ మండలానికి చెందిన మదన సంతోష్ (40) జీడిమెట్ల బస్ డిపోలో మెకానిక్ గా పనిచేస్తున్నాడు. ఆగస్టు 11న ఉదయం మొదటి షిఫ్ట్ విధులకు హాజరయ్యాడు. సుమారు ఉదయం 6.30 గంటల సమయంలో బస్ నంబర్ టీఎస్ 09 జడ్ 0129కు సంబంధించిన గ్యారేజ్ పిట్లో సంతోష్ విధులు నిర్వహిస్తున్నాడు.ఆ సమయంలో అదే బస్సును నడుపుతున్న డ్రైవర్ కృష్ణారావు (స్టాఫ్ నంబర్ 215563) ఎలాంటి ముందస్తు సంకేతం ఇవ్వకుండా, భద్రతా జాగ్రత్తలు పాటించకుండా బస్సును ముందుకు నడిపినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. దీంతో బస్సు బంపర్ సంతోష్ తల వెనుక భాగం, ఛాతీకి బలంగా తగిలింది. ఈ ఘటనలో అతడికి తీవ్ర రక్తస్రావంతో కూడిన గాయాలయ్యాయి. తీవ్ర గాయాల కారణంగా సంతోష్ ఘటనాస్థలంలోనే మృతి చెందినట్లు ఫిర్యాదుదారు తెలిపారు. సంతోష్ సహోద్యోగి, మెకానిక్ గోపాల్ (స్టాఫ్ నంబర్



217681) ఫోన్ ద్వారా సమాచారం అందించడంతో అతడి భార్య డి.ధనశ్రీ (33) హుటాహుటిన జీడిమెట్ల బస్ డిపోకు చేరుకున్నారు. అక్కడ తన భర్త తలకు, ఛాతీకి తీవ్ర గాయాలతో మృతి చెంది ఉండటాన్ని చూసినట్లు ఆమె ఫిర్యాదులో పేర్కొన్నారు.సంతోష్ మృతితో కుటుంబ సభ్యులు, సహోద్యోగులు విషాదంలో మునిగిపోయారు. ఘటనపై జీడిమెట్ల పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు సమాచారం.

# అంగరంగ వైభవంగా రేణుక ఎల్లమ్మ బోనాల ఉత్సవాలు

**సర్పంచ్ మోతీబాయి లక్ష్మణ్ సింగ్**



**వాస్తవం : మనోహరాబాద్ :**

మనోహరాబాద్ మండలంలోని పరికిబండ గ్రామంలో ఆషాడ మాస బోనాల మహోత్సవం పురస్కరించుకొని గ్రామస్తులంతా కలిసి మంగళవారం రేణుక ఎల్లమ్మ బోనాల ఉత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహించారు.ఈ వేడుకలో భాగంగా స్థానిక సర్పంచ్ మొతిబాయి లక్ష్మణ్ సింగ్ దంపతులు అమ్మ వారికి పట్టు వస్త్రాలు సమర్పించి,ఒడి బియ్యం పోసి మొక్కు లు చెల్లించుకున్నారు.గ్రామంలోని మహిళలు బోనాలతో ఊరేగింపుగా అమ్మవారికి మొక్కులు సమర్పించారు. అనంతరం యువకుల ఆధ్వర్యంలో తొట్టేల ఊరేగింపు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మహేష్, పాలక వర్గం సభ్యులు,గ్రామ పెద్దలు,గ్రామస్తులు, మహిళలు, యువకులు,తదితరులు పాల్గొన్నారు..

# నల్లబెల్లిలో ఉచిత మెగా వైద్య శిబిరం

**సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి**

**- గ్రామ సర్పంచ్ జక్కి అనిత శ్రీకాంత్**



**వాస్తవం : వర్ధన్నపేట**

వరంగల్ జిల్లా వర్ధన్నపేట మండలం నల్లబెల్లి గ్రామంలో బాలవికాస ఆధ్వర్యంలో, లుమినస్ హాస్పిటల్ సారథ్యంలో మంగళవారం ఉచిత మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరాన్ని గ్రామ సర్పంచ్ జక్కి అనిత శ్రీకాంత్ ప్రారంభించారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ప్రస్తుతం సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెందే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. పరిసరాల పరిశుభ్రతతో పాటు వ్యక్తిగత పరిశుభ్రతను పాటించాలని, ఇళ్ల చుట్టూ మురుగునీరు నిల్వ ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. ముఖ్యంగా వైరల్ ఫీవర్ పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్ వంటి వ్యాధులు ప్రబలకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ మేకల దేవేందర్, మాజీ ఉపసర్పంచ్ బిర్రు చంద్రయ్య, బాలవికాస ప్రతినిధులు పసునూరి స్వాతి, కొండేటి అశ్విత, అపర్ణ, లుమినస్ హాస్పిటల్ వైద్యులు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.


జర్నలిస్ట్స్ సంక్షేమ సంఘం
Red 914/2015
జర్నలిస్ట్ సంక్షేమమే పరమావధిగా
జర్నలిస్ట్ హక్కుల కోసం....
వాళ్ల ప్రగతి కోసం... పత్రికా స్వేచ్ఛ కోసం...
సభ్యత్వ నమోదు కోసం సంప్రదించండి సెల్ నెం।। 9618616110

# లక్ష మందితో సంగారెడ్డిలో సీఎం రేవంత్ రెడ్డి బహిరంగ సభ

**మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, టీపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి**



**వాస్తవం : సంగారెడ్డి**

ఈనెల 15న సంగారెడ్డిలో నిర్వహించనున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బహిరంగ సభ ఏర్పాట్లపై సచివాలయంలోని తన ఛాంబర్‌లో నీటిపారుదల, పౌర సరఫరా శాఖల మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఉన్నత స్థాయి రివ్యూ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి, సంగారెడ్డి జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, నారాయణ్‌ఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డి, సెట్విన్ చైర్మన్ గిరిధర్ రెడ్డితో పాటు పలువురు ఉన్నతాధికారులు పాల్గొన్నారు. కాగా, మంత్రి దామోదర రాజనర్సింహ వైరల్ ఫీవర్‌తో బాధపడుతుండటం వల్ల ఈ సమావేశానికి హాజరుకాలేకపోయారు. ఈ సందర్భంగా సభకు భారీ జన సమీకరణ, వేదిక ఏర్పాట్లపై సుదీర్ఘంగా చర్చించారు. ఆగస్టు 15న మధ్యాహ్నం 2 గంటలకు సీఎం రేవంత్ రెడ్డి సంగారెడ్డికి చేరుకుంటారని, సాయంత్రం 4 గంటల వరకు సంగారెడ్డిలో ఉంటారని నేతలు వెల్లడించారు. సీఎం సభను ప్రతిష్టాత్మకంగా తీసుకుని విజయవంతం చేయాలని, జన సమీకరణ, భద్రత, ఇతర ఏర్పాట్లలో ఎలాంటి లోపాలు లేకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని మంత్రి ఉత్తమ్, జగ్గారెడ్డి అధికారులకు సూచించారు. ఉమ్మడి మెదక్ జిల్లాలోని 10 నియోజకవర్గాల నుండి నియోజకవర్గానికి ఒకరు చొప్పున, మొత్తం పది మంది లబ్ధిదారులకు సీఎం రేవంత్ రెడ్డి సభా వేదికపైనే స్వయంగా కొత్త స్మార్ట్ రేషన్ కార్డులను అందజేస్తారని మంత్రి తెలిపారు. అందుకు తగిన ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ ప్రతీక్ జైన్‌కు సూచించారు. సుమారు లక్ష మంది జనంతో ఈ భారీ బహిరంగ సభను నిర్వహించేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, జగ్గారెడ్డి స్పష్టం చేశారు.

## కామ్రేడ్ కుమ్మరి భీమయ్య 22 వ వర్ధంతి



**వాస్తవం : జగదేవపూర్**

దౌలాపూర్ గ్రామానికి కామ్రేడ్ కుమ్మరి భీమయ్య చేసిన సేవలు వెలకట్టలేనివి అని కాంగ్రెస్ పార్టీ సిద్దిపేట జిల్లా వైస్ ప్రెసిడెంట్ చిలుకూరి మహేందర్ రెడ్డి, సిపిఐ నాయకులు అన్నారు.మంగళవారం కుమ్మరి భీమయ్య 22వ వర్ధంతి పురస్కరించుకుని సిద్దిపేట జిల్లా జగదేవపూర్ మండలం దౌలాపూర్ గ్రామంలో అయన స్థూపం వద్ద వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. సిపిఐ, కాంగ్రెస్ నాయకులు స్థూపానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన యాదిలో పాటలు పాడుతూ జోహార్ భీమయ్య అంటూ నినాదాలు చేశారు. కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు బట్టు దయానంద రెడ్డి,స్వర్గం రాజేశం ,కృష్ణ ,బాల్‌రెడ్డి, నర్సింహారెడ్డి, గ్రామ సర్పంచ్ కుకునూరి కృష్ణ, ఆత్మ కమిటీ డైరెక్టర్ మాధవి,నారాయణ, పుల్లయ్య, పెద్దులు, హమాలీ సంఘం సభ్యులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ భూమి ఆక్రమణపై అధికారులు స్పందించాలి

**అందె లక్ష్మణరావు**

**వాస్తవం : రాజేంద్రనగర్**



మణికొండ జాగీర్ సర్వేనెంబర్ 42 లోని 1450 చదరపు గజాల విస్తీర్ణం గల భూమికి సంబంధించిన వివరాలను వెల్లడించాలని ది సిటిజన్స్ కౌన్సిల్ ఉపాధ్యక్షుడు అందె లక్ష్మణరావు అధికారులను కోరారు. ఈ మేరకు మంగళవారం శేర్లింగంపల్లి సబ్ రిజిస్ట్రార్, నార్సింగి సర్కిల్ డిప్యూటీ మున్సిపల్ కమిషనర్, గండిపేట మండల ఎమ్మార్వో, జిహెచ్ఎంసి అధికారులను కలిసి సమాచార హక్కు చట్టం 2005 ప్రకారం ఈ భూమి విషయమై వివరాలను కోరుతూ వినతి పత్రం అందజేశామని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా లక్ష్మణ్ రావు మాట్లాడుతూ... మణికొండ జాగీర్ పంచవటి కాలనీకి అనుకొని సర్వేనెంబర్ 42లో 1450 గజాల స్థలాన్ని గత 15 సంవత్సరాలుగా ప్రభుత్వ భూమిగా సూచిస్తూ బోర్డు ఉండేదని అన్నారు. ఈమధ్య కొంతమంది ప్రైవేట్ వ్యక్తులు ఆ బోర్డును తొలగించినట్లు పేర్కొన్నారు. న్యాయస్థానంలోని డబ్ల్యూ. పి. 25279/2026 కేసులో సర్వేనెంబర్ 42 కు బదులుగా 40, 41 సర్వే నంబర్లలో విభాగాలుగా చేసినట్లు ఆధారాలు ఉన్నాయన్నారు. గ్రామ పంచాయతీ ద్వారా 40, 41 సర్వే నంబర్ల తో మిథిలా డెవలపర్స్ 47,600 చదరపు గజాల భూమి మంజూరైనట్లు తెలిపారు. 1974 నాటినుండి ఈ భూమి అనుమతికి సంబంధించిన వివరాల తోపాటు 1450 గజాల భూమికి సంబంధించిన ఎఫ్ఎంబి, గ్రామపటం, సర్వే స్కెచ్, సేత్వార్, ఆర్ఎస్ఆర్ ఇతర రెవెన్యూ రికార్డులు ప్రభుత్వ లేదా పోరంబోకు భూమిగా వర్గీకరించిన వివరాలు ప్రస్తుత స్థితిని కూడా తెలియ పరచాలని ఆర్టిఐ చట్టం ప్రకారం అధికారులను వినతి పత్రంలో కోరామన్నారు.

# కాంగ్రెస్ పార్టీ గ్రామాల కమిటీల నియామకం

**కాంగ్రెస్ పార్టీ చందుర్తి మండల శాఖ అధ్యక్షులు గొట్టె ప్రభాకర్**



**వాస్తవం : చందుర్తి**

చందుర్తి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గొట్టె ప్రభాకర్ నాయకత్వంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ కమిటీలను నియమించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు గ్రామాల్లోని ఇంటింటికి చేరేలా పార్టీ నాయకులు, కార్యకర్తలు సైనికులుగా పనిచేయాలని సూచించారు. ఏఐసిసి అధ్యక్షులు ఖర్గే, తెలంగాణ ఇంచార్జి మీనాక్షి నటరాజన్, పీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ గౌడ్, రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్‌ల సారథ్యంలో కొనసాగుతున్న ప్రభుత్వ సంక్షేమ పథకాలను విస్తృత ప్రచారం చేస్తూ పార్టీని మరింత బలోపేతం చేయాలని గొట్టె ప్రభాకర్ పిలుపునిచ్చారు. మండలంలోని ఆనంతపల్లి గ్రామ శాఖ అధ్యక్షులుగా బుర్ర రవి, ఆశిరెడ్డిపల్లి గ్రామ శాఖ అధ్యక్షులుగా కొలిపాక బాపురెడ్డి, బండపల్లి గ్రామ శాఖ అధ్యక్షులుగా లింగం పెల్లి బాబు, చందుర్తి గ్రామ శాఖ అధ్యక్షులుగా దారం రామచంద్రం,దేవుని తండా గ్రామ శాఖ అధ్యక్షులుగా అజ్మీర తిరుపతి, జోగాపూర్ గ్రామ శాఖ అధ్యక్షులుగా మహమ్మద్ సలీం, కట్టలింగంపేట్ గ్రామ శాఖ అధ్యక్షులుగా ఎల్ల దశరథం, కిష్టంపేట గ్రామ శాఖ అధ్యక్షులుగా పోతుగంటి రఘుపతి, కొత్తపేట గ్రామ శాఖ అధ్యక్షులుగా దాసరి గంగమల్లయ్య,లింగంపేట గ్రామ శాఖ అధ్యక్షులుగా ఇందూరి రాజు, మర్రిగడ్డ గ్రామ శాఖ అధ్యక్షులుగా సంకోజి హరీష్,మల్యాల గ్రామ శాఖ అధ్యక్షులుగా పొంచెట్టి వెంకటేష్, మూడపల్లి గ్రామ శాఖ అధ్యక్షులుగా పుల్కం లచ్చయ్య,నర్సింగపూర్ గ్రామ శాఖ అధ్యక్షులుగా చింతకుంట బాపయ్య, రామన్నపేట గ్రామ శాఖ అధ్యక్షులుగా బొడ్డు శంకర్, రాంరావు పల్లి గ్రామ శాఖ అధ్యక్షులుగా ఆది గోవర్ధన్, సనుగుల గ్రామ శాఖ అధ్యక్షులుగా జవ్వాజి నాగరాజు, తిమ్మాపూర్ గ్రామ శాఖ అధ్యక్షులుగా రామిడి నరేష్,ఎన్గల్ గ్రామ శాఖ అధ్యక్షులుగా పసుల ప్రణయ్‌లను నియమించినట్లు గొట్టె ప్రభాకర్ ప్రకటించారు. నియమించిన గ్రామ శాఖ అధ్యక్షులు బాధ్యతాయుతంగా పనిచేస్తూ ప్రభుత్వ పథకాలను విస్తృతంగా ప్రచారం చేస్తూ పార్టీని మరింత బలోపేతం చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు చింతపంటి రామస్వామి, పులి సత్యం గౌడ్ పాల్గొన్నారు.

# ఓపెన్ స్కూల్ అడ్మిషన్స్‌లకు పోస్టర్లు ఆవిష్కరణ

**వాస్తవం : చందుర్తి**

తెలంగాణ సార్వత్రిక విద్యా పీఠం ద్వారా 2026-27 సంవత్సరానికి పదవ తరగతి, ఇంటర్ అడ్మిషన్స్ లకు చందుర్తి మండలం ఎన్గల్ గ్రామ ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం పోస్టర్ లను ఆవిష్కరించారు. ఓపెన్ స్కూల్ సొసైటీ ద్వారా చదువు మధ్యలో మానివేసిన వారు, గృహిణులు, మహిళా సంఘాల సభ్యులు ఉన్నత చదువుల కొరకు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని స్టడీ సెంటర్ కో- ఆర్డినేటర్ ఎడ్ల కృష్ణ చైతన్య తెలిపారు. ఈ సర్టిఫికెట్స్ ఉన్నత చదువులు,ఉద్యోగావకాశాల కొరకు ఉపయోగపడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శీలం సునీతారాణి, ఉ



పాధ్యాయులు నరేందర్, ప్యారం లక్ష్మి నారాయణ, వంగ తిరుపతి, సుస్మిత, చైతన్య గౌడ్, కవిత పాల్గొన్నారు.



# పుట్టినరోజున మన్నె వెంకటేష్ సేవా కార్యక్రమం

**విద్యార్థులకు విద్యా సామగ్రి పంపిణీ**
**మధుసూదన్ చారి, నీలం మధు ఆశీర్వాదం**

**వాస్తవం : చేవెళ్ల**



మోకిలా గ్రామంలో పుట్టినరోజు సందర్భంగా మన్నె వెంకటేష్ ముదిరాజ్ సేవా కార్యక్రమం నిర్వహించారు. మోకిలా ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు తన వంతు కానుకగా ప్యాడ్స్, పెన్నులు, పెన్సిళ్లు, జామెట్రీ బాక్సులను అందజేశారు. ఈ సందర్భంగా మండే వెంకటేష్ ముదిరాజ్ మాట్లాడుతూ.. విద్యార్థులకు అవసరమైన విద్యా సామగ్రిని అందించడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. విద్యార్థులు కష్టపడి చదువుకుని ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. పుట్టినరోజు వేడుకలను సేవా కార్యక్రమంగా నిర్వహించడం ద్వారా సమాజానికి తన వంతు సహకారం అందించడం సంతోషంగా ఉందన్నారు. విద్యార్థులకు చదువుపై ఆసక్తి పెంచడంతో పాటు, వారికి అవసరమైన విద్యా సామగ్రిని అందించడం ద్వారా చేసే చిన్నపాటి సహాయం కూడా వారి భవిష్యత్తుకు ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. ప్రతి ఒక్కరూ తమ పుట్టినరోజు వంటి ప్రత్యేక సందర్భాలను కేవలం వేడుకలకే పరిమితం చేయకుండా, సేవా కార్యక్రమాలకు వేదికగా మార్చుకుని సమాజానికి తమ వంతు సహకారం అందించాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాల విద్యార్థులను ప్రోత్సహించే ఇలాంటి కార్యక్రమాలు మరింత మందికి స్ఫూర్తిగా నిలుస్తాయని పలువురు పేర్కొన్నారు. విద్యార్థులకు అవసరమైన వస్తువులను అందించి వారి ముఖాల్లో చిరునవ్వులు తీసుకురావడం అభినందనీయమని అన్నారు. మండే వెంకటేష్ ముదిరాజ్ చేపట్టిన ఈ సేవా కార్యక్రమం ఆదర్శంగా నిలుస్తుందని కొనియాడారు. ఇదిలా ఉండగా, పుట్టినరోజు సందర్భంగా ఉదయం మండే వెంకటేష్ ముదిరాజ్ గ్రంథాలయ చైర్మన్ మధుసూదన్ చారి, నీలం మధు ముదిరాజ్ లను మర్యాదపూర్వకంగా కలిసి ఆశీర్వాదం తీసుకున్నారు. ఈ సందర్భంగా వారు మండే వెంకటేష్ ముదిరాజ్‌కు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు. ఆయన చేపడుతున్న సేవా కార్యక్రమాలను అభినందించారు. పుట్టినరోజు వేడుకలను వ్యక్తిగత వేడుకలకే పరిమితం చేయకుండా, విద్యార్థులకు ఉపయోగపడే విధంగా సేవా కార్యక్రమం నిర్వహించడం అభినందనీయమని వారు






పేర్కొన్నారు. భవిష్యత్తులోనూ మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టి సమాజానికి తన వంతు సహకారం అందించాలని ఆకాంక్షించారు.

## అంగన్వాడి కేంద్రంలో
# యూనిఫాంలు పంపిణీ



**వాస్తవం : లక్ష్మన్ చందా**

నిర్మల్ జిల్లా లక్ష్మణ చందా మండల కేంద్రంలోని ధర్మారం అంగన్వాడి కేంద్రంలో మంగళవారం రోజున సూపర్వైజర్ ప్రసన్నకుమారి ఆధ్వర్యంలో చిన్నారులకు గ్రామ సర్పంచ్ బుర్రముత్యం మరియు పంచాయతీ కార్యదర్శి మేఘనా రెడ్డి చేతుల మీదుగా యూనిఫాములు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ బుర్రముత్యం మాట్లాడుతూ అంగన్వాడి కేంద్రాల్లో చదువుకునే పిల్లలు చదువులో రాణించి ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. అదేవిధంగా పంచాయతీ కార్యదర్శి మేఘన రెడ్డి మాట్లాడుతూ తల్లిదండ్రులు పిల్లల పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, టీవీ,సెల్ ఫోన్ కు దూరంగా ఉంచి విద్యపై మక్కువ పెంచాలని అప్పుడే పిల్లలు చెడు మార్గాల వైపు వెళ్లకుండా ఉన్నతంగా ఉంటారని తెలిపారు. అంగన్వాడి సెంటర్లలో పిల్లలకు పోషక విలువలతో కూడిన ఆహారం అందించాలని సూపర్వైజర్ ప్రసన్నకుమారి అంగన్వాడి శ్రీ గీతకు సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కళ్యాణి, ఆయా మమత, చిన్నారులు, సాయి మౌన, శిల్పరాణి , రేణుక, రజిని, తిరుమల, పుష్ప,తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# మ్యాన్ హోల్ ఓపెన్

**పొంచి ఉన్న ప్రమాదం**
**అధికారులు ఈ సమస్యకు**
**పరిష్కారం చూపండి**
**ఎంఐఎం ఇమామ్ గూడ శాఖ**
**అధ్యక్షుడు అంజాద్**

**వాస్తవం : జూబ్లీహిల్స్**



రోడ్లు డ్రైనేజీ వ్యవస్థలు నివాస ప్రాంతాల్లో ప్రీ కాస్ట్ కాంక్రీట్ చేసిన సిమెంటు మూతలను విస్తృతంగా ఉపయోగిస్తున్నారు. ఒకవేళ ఇనుప మూతలను ఉపయోగిస్తే స్క్రాప్ వ్యాల్యూ ఎక్కువగా ఉండటంతో తరచుగా దొంగతనానికి గురవుతుంటాయి. కానీ సిమెంట్ మూతలకు అటువంటి రీసేల్ విలువ ఉండదు కాబట్టి దొంగతనాలు ముప్పు దాదాపుగా ఉండదు. విషయా నికొస్తే జూబ్లీహిల్స్ నియోజకవర్గం శ్రీనగర్ కాలనీ డివిజన్ ఇమామ్ గూడ అపార్ట్మెంట్ ( సారథి స్టూడియో కి వెళ్లే రోడ్డులో) ఎదురుగా ఉన్న మ్యాన్ హోల్ మీద ఉన్న సిమెంట్ మూత గత పది రోజుల కిందట అ రోడ్ నుంచి వెళ్లే బోరింగ్ వాహనం ( భారీ వాహనం) కింద నలిగి డ్రైనేజీలోనే పడిపోయింది. ఈ విషయాన్ని స్థానికులు కొంతమంది నాయకులకు చెప్పిన వారు పట్టించుకోలేదు. వాస్తవం జూబ్లీహిల్స్ నియోజకవర్గం రిపోర్టర్ ద్వారా సంబంధిత అధికారులకు స్థానికుడు, సోషల్ వర్కర్ , ఎంఐఎం పార్టీ ఇమామ్ గూడ(శ్రీనగర్ కాలనీ డివిజన్) శాఖ అధ్యక్షుడు అంజాద్ విన్నవించేది ఏమిటంటే మ్యాన్ హోల్ ఓపెన్ ఉండటంవల్ల చిన్నపిల్లలు ప్రమాదాల గురి అయ్యే అవకాశం ఉందని, చీకట్లో ఎవరైనా ఈ మార్గం నుండి వస్తే ఇబ్బందులకు గురి అయ్యే అవకాశం ఉందని, ఈ సమస్యను పట్టించుకొని పరిష్కారం చూపాలని అధికారులను కోరుతున్నారు.

# యూరియా కోసం
# రైతుల 'చలో అప్పారెల్ పార్క్'

**వాస్తవం: ఎల్లారెడ్డిపేట**



యూరియా కోసం రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, అప్పారెల్ పార్క్‌లోని గోదాంలో నిల్వ ఉన్న యూరియాను వెంటనే రైతులకు పంపిణీ చేయాలని బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి పొన్నాల తిరుపతిరెడ్డి డిమాండ్ చేశారు. బుధవారం ఉదయం 10 గంటలకు ఎల్లారెడ్డిపేటతో పాటు పరిసర గ్రామాల రైతులంతా అప్పారెల్ పార్క్ యూరియా గోదాం వద్దకు చేరుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. గోదాంలో సుమారు 40 నుంచి 44 లారీల యూరియా నిల్వ ఉన్నప్పటికీ రైతులకు సకాలంలో ఎందుకు అందించడం లేదని ఆయన ప్రశ్నించారు. ప్రతి గ్రామం నుంచి రైతులు బుధవారం ఉదయం 10 గంటలకు అప్పారెల్ పార్క్ గోదాం వద్దకు చేరుకుని తమ సమస్యను ప్రభుత్వ దృష్టికి తీసుకురావాలని పొన్నాల తిరుపతిరెడ్డి కోరారు.






# గాలి మళ్లుతోంది రేవంత్ చేజారుతోంది

రేవంత్ రెడ్డిపైన మంత్రులు,పార్టీ నేతల్లో ఉన్న అసంతృప్తి లోలోపల రగులుతున్న దశలోనే ఉంది. ఈ దశ ముదిరి పాకాన పడి బహిరంగంగా వేదికల మీద వ్యక్తమయ్యే దశలోకి వచ్చినప్పుడు మాత్రమే కాంగ్రెస్ అధిష్టానం సీఎం కుర్చీ మార్పు అంశాన్ని సీరియస్‌గా తీసుకుంటుంది.అయితే తాను సంతృప్తి చెందకపోతే ఈ దశను అధిష్టానమే ముందుకు నెట్టే వ్యూహం కూడా కాంగ్రెస్ పెద్దల వద్ద ఉంటుంది.ఇప్పుడు కాంగ్రెస్ అధిష్టానమే సీఎం కుర్చీ మార్పు వ్యూహానికి పదునుపెడుతోందనే ప్రచారం మీడియాలో బాగా విన్పిస్తోంది.

- బెడిసికొట్టిన ఫిరాయింపుల పర్వం
- ఇంటా బయట విమర్శల దాడి
- కుర్చీకి ఎసరు ప్రచారంలో నిజమెంత?
- అధిష్ఠానం మదిలో ఉన్న వ్యూహం ఏంటి?
- పట్టు నిలుపుకునేదెలా?
- హస్తవ్యస్తం కాకుండా చూసెదెలా?

**పదేండ్ల కేసీఆర్ పాలన తర్వాత ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వంపైన అన్ని వర్గాల నుంచి పెదవి విరుపులు మొదలయ్యాయి.అటు స్వంత పార్టీ నేతలు,కార్యకర్తలను సంతృప్తి పర్చలేని రేవంత్ సర్కార్ ఇప్పుడు బీఆర్ఎస్ నుంచి గెలుపొంది ఆ తర్వాత కాంగ్రెస్ కండువాలు కప్పుకున్న ఎమ్మెల్యేల నుంచి కూడా బహిరంగంగా విమర్శలను ఎదుర్కొంటోంది.వాస్తవానికి పార్టీ ఫిరాయింపుల అస్త్రంతో తన బలాన్ని అటు ప్రభుత్వంలో ఇటు పార్టీలో రెట్టింపు చేసుకోవాలనుకున్న సీఎం రేవంత్ రెడ్డికి ఇప్పుడు ఆ అస్త్రమే తిరిగి తగిలేలా ఉంది.ఇప్పటికే బీఆర్ఎస్ నుంచి గెలుపొంది..ఆ తర్వాత అధికార పార్టీలో చేరిన పలువురు ఎమ్మెల్యేలు తమ అసంతృ ప్తిని భహిరంగంగా వెళ్ళగక్కుతున్నారు.తమను పార్టీ ఫిరాయించేలా చేసినప్పుడు ఇచ్చిన హామీలను మరచిపోయారంటూ కొందరు ఫిరాయింపు ఎమ్మెల్యేలు అంతర్మథనం చెందుతున్నారు.**




తెలంగాణలో పదేండ్ల కేసీఆర్ పాలన తర్వాత ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వంపైన అన్ని వర్గాల నుంచి పెదవి విరుపులు మొదలయ్యాయి.అటు స్వంత పార్టీ నేతలు, కార్యకర్తలను సంతృప్తి పర్చలేని రేవంత్ సర్కార్ ఇప్పుడు బీఆర్ఎస్ నుంచి గెలుపొంది ఆ తర్వాత కాంగ్రెస్ కండువాలు కప్పుకున్న ఎమ్మెల్యేల నుంచి కూడా బహిరంగంగా విమర్శలను ఎదుర్కొంటోంది.వాస్తవానికి పార్టీ ఫిరాయింపుల అస్త్రంతో తన బలాన్ని అటు ప్రభుత్వంలో ఇటు పార్టీలో రెట్టింపు చేసుకోవాలనుకున్న సీఎం రేవంత్ రెడ్డికి ఇప్పుడు ఆ అస్త్రమే ఎదురు తగిలేలా ఉంది. ఇప్పటికే బీఆర్ఎస్ నుంచి గెలుపొంది..ఆ తర్వాత అధికార పార్టీలో చేరిన పలువురు ఎమ్మెల్యేలు తమ అసంతృప్తిని భహిరంగంగా వెళ్ళగక్కుతున్నారు.తమను పార్టీ ఫిరాయించేలా చేసినప్పుడు ఇచ్చిన హామీలను మరచిపోయారంటూ కొందరు ఫిరాయింపు ఎమ్మెల్యేలు అంతర్మథనం చెందుతున్నారు.తమ గోడు ఎవరూ పట్టించుకోవడం లేదని అనవసరంగా కారు దిగి చేయి పట్టుకున్నామని..ఇప్పుడు తమకు సీఎం రేవంత్ రెడ్డి చేయి ఇచ్చారని వారు ఆదేదన చెందుతున్నారనే ప్రచారం ఉంది.ఈ ప్రచారంలో నిజం ఉందన్నట్లుగా బీఆర్ఎస్ నుంచి గెలుపొంది ఆ తర్వాత కాంగ్రెస్‌లో చేరిన సీనియర్ నేత దానం నాగేందర్ ఇటీవల ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ రేవంత్ సర్కార్‌పైన సుతిమెత్తగా విమర్శలు గుప్పించారు.బీఆర్ఎస్ అధినేత కేసీఆర్, వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌లను ప్రశంసిస్తూ రేవంత్ సర్కార్‌పై విమర్శలు చేయడం ప్రకంపనలు రేకెత్తిన విషయం మరవక ముందే మంగళవారం బాన్సువాడ ఎమ్మెల్యే సీనియర్ రాజకీయ నాయకులు పోచారం శ్రీనివాస్ రెడ్డి సైతం రేవంత్ రెడ్డి పనితీరుపైన తీవ్ర విమర్శలు చేయడం రాజకీయంగా కలకలం రేపుతోంది.కొందరు దరిద్రులు వల్లే పార్టీ మారాల్సి వచ్చిందని, కేసీఆర్ పాలనాకాలంలోనే నియోజకవర్గం అభివృద్ధి చెందిందని,ఇప్పుడు రేవంత్ రెడ్డి తమని పట్టించుకోవడంలేదని వాపోయారు.కేవలం నియోజకవర్గ అభివృద్ధి కోసం మాత్రమే పార్టీని ఫిరాయించాల్సి వచ్చిందని అయితే తమకు ఇచ్చిన మాట నిలబెట్టుకోవడంలో సీఎం రేవంత్ దారుణంగా విఫలమయ్యారని, మంత్రులు, నేతలు ఎన్నిసార్లు ఫోన్‌చేసినా సమాధానమే ఇవ్వడంలేదని పోచారం మండిపడ్డారు. వాస్తవానికి పోచారం శ్రీనివాస్ రెడ్డి వంటి సీనియర్ నేత కారు దిగినప్పుడే అనేక విమర్శలు వచ్చాయి.ఇలాంటివారికి పదవి ఇచ్చి సీనియర్ నేతలైన తమను పట్టించుకోవడంలేదని మాజీ మంత్రి జీవన్ రెడ్డి తన అసంతృప్తిని వ్యక్తం చేసి కాంగ్రెస్‌ని వీడిన విషయం తెల్సిందే. ప్రభుత్వానికి సరిపడా ఎమ్మెల్యేల బలం ఉన్నా రేవంత్ రెడ్డి తన స్వంత ప్రయోజనం కోసం బీఆర్ఎస్ పార్టీ నుంచి గెలుపొందిన ఎమ్మెల్యేలను గోడ దూకేలా చేసిన విషయం తెల్సిందే. ఫిరాయింపులతో బీఆర్ఎస్ పార్టీని పూర్తిగా నిర్వీర్యం చేయవచ్చని ఒక కారణంతో రేవంత్ ఆపరేషన్ ఆకర్ష్‌కు పదునుపెట్టారని అనుకోవచ్చు.అలాగే పార్టీలో,ప్రభుత్వంలో తన సీఎం సీటుకు ఎసరు రాకుండా తన స్వంత బలాన్ని పెంచుకోవచ్చనే మరో కారణంతో కూడా ఈ గోడదూకుడు వ్యవహారాన్ని అమలు చేశారని కూడా అనుకోవచ్చు.ఇక నియోజకవర్గ అభివృద్ధి అని బయటకి చెబుతున్నా తమ అభివృద్ధి కోసమే అధికార పార్టీలోకి పలువురు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు జంప్ అయ్యారన్నది నిజం.అయితే కాంగ్రెస్ కండువాలు కప్పుకోవడానికి సీఎం రేవంత్ రెడ్డి నుంచి వారికి ఏ రకమైన హామీలు అందాయో తెలియదు కానీ ఇప్పుడు మాత్రం ఫిరాయింపుదార్ల నుంచి రేవంత్ రెడ్డిపైన ఒక్కొక్కరుగా విమర్శల పదును పెంచారు.ప్రతిపక్షాన్ని నిర్వీర్యం చేయవచ్చు..లేదా తన సీఎం కుర్చీకి ఎసరు రాకుండా చూసుకోవచ్చనే ద్విప్రయోజనంతో ఫిరాయింపుల అస్త్రానికి పదును పెట్టిన రేవంత్ రెడ్డికి ఇప్పుడు అదే అస్త్రం తిరిగి తగులుతోంది.ఇప్పటికే ఫిరాయింపుదార్లు, వలస పార్టీ నేతలతో అసలైన కార్య కర్తలు, నేతలకు తీవ్రమైన అన్యాయం జరిగిందనే చిచ్చు రాజుకున్నది.ఎన్నో యేండ్లుగా పార్టీనే నమ్ముకున్న తమని కాదని ఇతర పార్టీల నుంచి వచ్చిన వలస నేతలకే అందలం ఎక్కించి తమకు తీరని అన్యాయం చేశారంటూ పార్టీలో అసంతృప్తి మంట రగలుతోంది. రేవంత్ రెడ్డి సర్కార్‌పైన స్వంత పార్టీ నేతలు, కార్యకర్తలే తీవ్ర విమర్శలను వ్యక్తం చేస్తున్న విషయం ఇందుకే.కేవలం తన సీటు కాపాడుకోవడానికే ఇతర పార్టీ నేతలను ప్రోత్సహించి తన స్వంత బలాన్ని నిరూపించుకోవడానికి వేసిన ఆపరేషన్ ఆకర్ష్ విఫలం చెందినట్లుగానే కన్పిస్తోంది.ఓవైపు ఈ ఫిరాయింపుదార్లతో తమకు అన్యాయం జరుగుతోందంటూ సీనియర్ నేతలు,కార్యకర్తలు మండిపడుతుండగా అసలు కాంగ్రెస్ కండువాలు కప్పుకునేటప్పుడు మాకు ఇచ్చిన హామీలను పట్టించుకోవడం లేదంటూ మరోవైపు బీఆర్ఎస్ నుంచి గెలుపొంది కాంగ్రెస్ కండువాలు కప్పుకున్న ఎమ్మెల్యేలు వాపోతున్న విషయం గమనార్హం. ఈ ఫిరాయింపుల అస్త్రంతో రెండువైపులా పార్టీకి తీరని నష్టం జరిగింది. ఈ నష్టం ఎంతలా ఉందంటే వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ సర్కార్ ఓడిపోతుంది అనే వాదం బలపడేలా.వాస్తవానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన పాలనా వైఫల్యాన్ని అడుగడుగునా చూపెడుతున్నారు.తనకు వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాల్సిన తరుణంలో అనేక పొరపాట్లు చేస్తూ పార్టీతోపాటు ప్రభుత్వంపైన పట్టుకోల్పోతున్నారనే సంకేతాలు ఉన్నాయి.ఇప్పటికే తన నాయకత్వ బాధ్యతల పైన మంత్రుల్లో,పార్టీ నేతల్లో అసంతృప్తి ఉందనే ప్రచారం జరుగుతోంది.కుర్చీ మార్పు జరగబోతోందంటూ ఇటీవల మీడియాలో ప్రచారం ఊపందుకున్నది. ఢిల్లీ పెద్దలు కూడా రేవంత్ నాయకత్వంపైన సంతృప్తిగా లేరని కర్నాటకలో మాదిరిగా ఇక్కడ కూడా సీఎం మార్పు ఉంటుందనే వాదం బలంగా విన్పిస్తోంది.అయితే అంత తీవ్రమైన నిర్ణయానికి ఇప్పుడే కాంగ్రెస్ అధిష్టానం తీసుకుంటుందనుకోలేం.రేవంత్ రెడ్డిపైన మంత్రులు,పార్టీ నేతల్లో ఉన్న అసంతృప్తి లోలోపల రగులుతున్న దశలోనే ఉంది. ఈ దశ ముదిరి పాకాన పడి బహిరంగంగా వేదికల మీద వ్యక్తమయ్యే దశలోకి వచ్చినప్పుడు మాత్రమే కాంగ్రెస్ అధిష్టానం సీఎం కుర్చీ మార్పు అంశాన్ని సీరియస్‌గా తీసుకుంటుంది.అయితే తాను సంతృప్తి చెందకపోతే ఈ దశను అధిష్టానమే ముందుకు నెట్టే వ్యూహం కూడా కాంగ్రెస్ పెద్దల వద్ద ఉంటుంది.ఇప్పుడు కాంగ్రెస్ అధిష్టానమే సీఎం కుర్చీ మార్పు వ్యూహానికి పదునుపెడుతోందనే ప్రచారం మీడియాలో బాగా విన్పిస్తోంది.ఈ ప్రచారంలో నిజానిజాల సంగతి ఎలా ఉన్నా...సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వ సామర్థ్యంపైన మాత్రం పార్టీలో అసంతృప్తి తీవ్రంగా ఉన్న మాట నిజమే. అదేవిధంగా వచ్చేది మేమే..నేనే సీఎం అంటూ రేవంత్ రెడ్డి పదేపదే చెప్పడం వెనక కూడా నన్ను ఎవరూ కుర్చీ దింపలేరు.. నాకు జనంలో,పార్టీలో బలం ఉందని చూపెట్టడానికేనని విశ్లేషించేవారు ఉన్నారు. వాస్తవానికి సీఎం రేవంత్‌రెడ్డి నాయత్వం మీద విమర్శలు రావడానికి అనేక కారణాలున్నాయి. నేలవిడిచి సాము చేసే పాలపా నిర్ణయాల తోపాటు తొందరపాటు ప్రకటనలు,పాలనలో పట్టు సాధించలేకపోవడం,హామీల అమలు కాకపోవడం వంటి అంశాలతోపాటు నిజమైన పార్టీ కార్యకర్తలు,నేతలకు సముచిత స్థానం కల్పించి న్యాయం చేయకుండా వలసవాద పార్టీ నేతలకే అందలం ఎక్కించడం వంటి అనేక కారణాలతో రేవంత్ రెడ్డి చేయి జారి పోతోందనే చెప్పాలి.కేవలం తన కుర్చీ కాపాడుకోవాలనే సేఫ్ గేమ్‌లోనే రేవంత్ మునిగిపోయారు. వచ్చే ఎన్నికల్లో గెలుపోటముల సంగతి రేవంత్‌కు ముఖ్యం కాదు. పార్టీలో,ప్రభుత్వంలో తన పట్టు నిలుపుకోవాలనే రాజకీయ వ్యూహంలో జనం గాలి ఎటువైపు మళ్ళుతుందోనని పట్టింపులేకపోయింది.ఇప్పటికిప్పుడు ఎన్నికలు జరిగితే కాంగ్రెస్ ప్రభుత్వంపైన, రేవంత్ నాయకత్వంపైన ఆశించిన ఫలితాలు రావన్నది క్షేత్రస్థాయిలో ఉన్న పరిస్థితి.ఈ పరిస్థితికి నూటికి నూరుశాతం రేవంతే కారణం. అన్నివర్గాల ఆశలను సాకారం చేయడంలో దారుణ వైఫల్యంతోపాటు కాంగ్రెస్ మూల సూత్రాలను వంటబట్టించుకుని పూర్తిస్థాయి కాంగ్రెస్ వాదిగా మారకుండా ఇంకా తనలో ఫిరాయింపు జాడ్యమే ఉందని పదేపదే అనుకునేలా చేసుకున్న స్వయంకృతాపరాధమే రేవంత్‌ని కుర్చీ దిగిపోయే ప్రచారం దాకా తీసుకొచ్చింది.ఈ ప్రచారంలో నిజానిజాల సంగతి ఎలా ఉన్నా...రేవంత్ నాయకత్వ సామర్థ్యం మీద జనాలకే కాదు..స్వంత పార్టీనేతలకే విశ్వాసం లేకుండా పోయిందన్నది వాస్తవం. ఈ పరిస్థితి చేయిదాటకుండా, జనాల గాలి మళ్ళకుండా ఎలా తన పట్టు నిలుపుకోవాలన్నది రేవంత్ ముందున్న అగ్ని పరీక్ష.

...............

**మానసాని కృష్ణారెడ్డి**
**9618616110**
**8074124190**

.............................

## కొంతమంది దౌర్భాగ్యులు చేసిన పని వల్ల పార్టీ మారా : ఎమ్మెల్యే పోచారం

**కామారెడ్డి, ఆగస్టు 11 :**



అభివృద్ధికి సహకరిస్తామని సీఎం రేవంత్ రెడ్డి చెబితేనే తాను పార్టీలో చేరానని బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. కామారెడ్డి జిల్లా బీర్కూరు చెక్ డ్యాం వద్ద నిర్వహించిన కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనంలో పోచారం సంచలన వ్యాఖ్యలు చేశారు. తాను మంత్రి పదవి కోసమో, డబ్బుల కోసమో కాంగ్రెస్ పార్టీలో చేరలేదని.. కేవలం నియోజకవర్గ అభివృద్ధి కోసమే పార్టీ మారాల్సి వచ్చిందన్నారు. కేసీఆర్‌ను మోసం చేసి పార్టీ మారడం తనకు అస్సలు ఇష్టం లేదని, కానీ పరిస్థితుల ప్రభావంతో తప్పలేదని ఆవేదన వ్యక్తం చేశారు. 6 మాసాలలో బాన్సువాడ నియోజకవర్గంలో పెండింగ్‌లో ఉన్న సమస్యలు పరిష్కరిస్తామని సీఎం రేవంత్‌రెడ్డి చెబితేనే జాతీయ కండువా కప్పుకున్నానన్నారు. ముఖ్యమంత్రి మాటలు మంత్రులు వినడం లేదని..సీఎం స్వయంగా మంత్రులకు నిధులు మంజూరు చేయమని చెప్పినా మంత్రులు సీఎం మాటలు పట్టిం చుకోవడం లేదన్నారు. మంత్రులకు ఎన్నిసార్లు ఫోన్ చేసినా లిఫ్ట్ చేయడం లేదనిరెవెన్యూ మం త్రి పొంగు లేటి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కలు సీఎం మాటలు వినడం లేదని పోచా రం వాపో యారు. వేం నరేందర్ రెడ్డికి స్వయంగా ముఖ్యమంత్రి చెప్పినా పట్టించుకోవడం లేదు. వేం నరేందర్ రెడ్డి కి 50 సార్లు ఫోన్ చేసినా ఫోన్ అటెండ్ చేయడం లేదు. అప్పటి రాజకీయ పరిణామాల వల్ల కొంతమంది దౌర్భాగ్యులు చేసిన పని వల్ల పార్టీ మారాల్సి వచ్చిందన్నారు పోచారం.

## సీఎం తమ్ముడి షెల్ కంపెనీకి ఐదెకరాల సర్కారీ భూమా?

**బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హెచ్చరిక**



**హైదరాబాద్, ఆగస్టు 11 :** సీఎం రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వంలో పగటిపూటే ప్రజాధనాన్ని, రూ.వేల కోట్ల విలువైన ప్రభుత్వ భూములను స్వయంఉపాధి పథకంలా తన సొంత కుటుంబ సభ్యులకు రాసిస్తున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే తారక రామారావు విమర్శించారు. వడ్డించేవాడు మనవాడైతే చాలన్నట్టు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తన సోదరుడు అనుముల కొండల్‌రెడ్డికి చెందిన టెస్సెరాక్ట్ అడ్వాన్స్‌డ్ సిస్టమ్స్ అనే షెల్ కంపెనీకి రూ.200 కోట్ల విలువైన ప్రభు త్వ భూమిని ఎలా కేటాయి స్తారని ఆయన నిలదీశారు. మంగళవారం హైదరాబాద్ తెలంగాణ భవన్‌లో కేటీఆర్ మీడియాతో మాట్లాడారు. రేవంత్‌రెడ్డి సోదరుడైతే ఏదైనా చేయవచ్చా? రూ.లక్షతో కంపెనీ పెట్టిన ప్రతి వ్యక్తికీ ఐదెకరాల ప్రభుత్వ భూమి ఇస్తారా? కొండల్‌రెడ్డికి మా త్రమే ప్రత్యేక నిబంధనలు ఉన్నాయా? అని ప్రశ్నించారు. టెస్సెరాక్ట్ కం పెనీ ఎవరిదో, దాని వెనుకున్న వ్యక్తులెవరో? ప్రభుత్వ భూమి ఎందుకు కేటాయిం చారో? ప్రభుత్వం సమాధానం చెప్పాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. అనుముల బ్రదర్స్ బాక్స్ ఆఫీస్ లూటీ కలెక్షన్లపై తేల్చేదాకా వదిలే ప్రసక్తే లేదని తేల్చిచెప్పారు. టెస్సెరాక్ట్‌కు సీఎం సోదరుడికి ఎలాంటి సంబంధం లేదని పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు సిగ్గు లేకుండా బుకాయిస్తున్నారని కేటీఆర్ ఆగ్రహం వ్యక్తంచేశారు. 'కొండ ల్‌రెడ్డి స్వయంగా తన లింక్డ్ ఇన్ ప్రొఫైల్‌లో టెస్సరాక్ట్ చైర్మన్‌గా పెట్టు కుంటే లేదని చెప్పడానికి మంత్రిగారికి మనసెలా ఒప్పిందో? అసలు మీ శాఖలో ఏం జరుగుతుం దో మీకు తెలుస్తుందా? లేదా తెలిసే ఈ దందాలకు ముసుగు వేస్తున్నారా?' అని నిలదీశారు.

## నా శాఖలో జరిగే ప్రతి నిర్ణయం నాకు తెలుసు

**ఎవరో చెప్తే నేను పనిచేసే రకం కాదు**
**టెస్సెరాక్ట్‌తో సీఎం సోదరులకు సంబంధం లేదు**
**పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు**



**హైదరాబాద్, ఆగస్టు 11 :** 'నా శాఖలో జరిగే ప్రతి నిర్ణయం నాకు తెలుసు. ఎవరో చెప్తే నేను పనిచేసే రకం కాదు' అని పరిశ్రమల శాఖ మంత్రి దుదిళ్ల శ్రీధర్‌బాబు వ్యాఖ్యానించారు. బీఆర్ఎస్ హయాంలో లీజుకిచ్చిన భూములను రెగ్యులరైజ్ చేశారని, టెస్సెరాక్ట్ సంస్థకు భూ కేటాయింపుల అంశంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సోదరులకు సంబంధం లేదని పేర్కొన్నారు. సీఎం సోదరులకు భూ కేటాయింపులు చేశా రంటూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చేసిన ఆరోపణల్లో నిజం లేదని చెప్పారు. మంత్రి శ్రీధర్‌బాబు మంగళవారం మీడియాతో చిట్‌చాట్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...బీఆర్ఎస్ హయాంలో ఎకరం రూ.90 లక్షలకు ఇస్తే, తమ ప్రభుత్వం రూ.కోటిన్నరకు ఇచ్చిందని తెలిపారు. బోర్డు నిర్ణయించిన దానికంటే రూపాయి కూడా తక్కువకు ఇవ్వలేదని అన్నారు. 32 మంది దరఖాస్తు చేసుకుంటే, అందులో ఒకటి టెస్సెరాక్ట్ కంపెనీకి నిబంధనల ప్రకారమే కేటాయించినట్టు వివరించారు. ఆ సంస్థతో సీఎం రేవంత్‌రెడ్డి సోదరులకు సంబంధం లేదని పేర్కొన్నారు. సోషల్ మీడియా పోస్టుల ఆధారంగా ప్రతిపక్షాలు ఆరోపణలు చేయడం, ఐదు ఎకరాల్లో రూ.34 కోట్లతో ఏర్పాటయ్యే కంపెనీని రూ.200 కోట్ల సంస్థగా కేటీఆర్ పేర్కొనడం ఆశ్చర్యంగా ఉన్నదని చెప్పారు. పీఎం ఏక్తామాల్ టెండర్లు పారదర్శకంగా జరిగాయని తెలిపారు.

Publisher, Editor and Owned by Manasani Krishna Reddy, H No 4-81/1, Ramagundam, Elkalpalli, Karimnagar, Telangana - 505208.
Editor : MANASANI KRISHNA REDDY